epaper.manachourasta.com

# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక




## ఇక యాప్‌తో యూరియా

- రైతులకు అవగాహన కల్పించాలి
- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా

4


సంపుటి : 01 | సంచిక : 26 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | మంగళవారం, 23 డిసెంబర్ 2025 | పేజీలు : 04








# క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

- **ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడోత్సవాల్లో ప్రతిభ చూపిన మైనార్టీ విద్యార్థులు**
- **అభినందించిన జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి**

**జనగామ, మన చౌరాస్తా :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని జనగామ జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి డాక్టర్ బి. విక్రంకుమార్ అన్నారు. తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ (టేమ్రిస్) ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడోత్సవాలలో జనగామ మైనార్టీ జూనియర్ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారు ఈ సందర్భంగా కళాశాలలో సోమవారం నిర్వహించిన అభినందన సమావేశానికి ప్రిన్సిపాల్ పోతు అనిల్ బాబు అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కళాశాల విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, క్రీడలు మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన క్రీడల్లో కబడ్డీ , ఖోఖో పోటీల్లో మొదటి స్థానం సాధించిన విద్యార్థులతో పాటు అథ్లెటిక్స్ లో బంగారు, వెండి, కాంస్య పథకాలను సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు పతకాలను, షీల్డ్స్ తో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ ఐ .వీరస్వామి, అధ్యాపకులు, పీడీ రాజు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ

**కొమురవెల్లి, మన చౌరస్తా :** ఎమ్మెల్సీ మల్క కొమురయ్య కుటుంబ సభ్యులతో కలిసి సోమవారంమల్లికార్జున స్వామి వారి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం, స్వామివారి ప్రసాదం, శేష వస్త్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ టి.వెంకటేశ్, పర్యవేక్షకులు చంద్రశేఖర్, ఆలయం ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ముఖ్య అర్చకులు ఆంజనేయులు ఇతర అర్చకులు పాల్గొనినారు. ఎమ్మెల్సీ శాశ్వత అన్నదానం కోసం రూ.1,00,116లను విరాళం అందజేశారు.



# సామూహిక రుద్రాభిశేకాలు ప్రారంభం

**బోథ్, మన చౌరస్తా :** బోథ్ మండలకేంద్రంలో వేదపండితులు నమలికొండ సంతోష్ కుమార్ శర్మ, శుభమస్తు ఆధ్యాత్మిక వేదిక ఆధ్వర్యంలో 108 జంటలతో రుద్రాభిశేక సహిత హోమ కార్యక్రమం కన్నుల పండుగగా ప్రారంభమైంది. మొదటి రోజు స్వస్థి పున్యాహవాచనం గౌరీ గణపతీ పూజలతో పాటు రుద్రాభిశేకం హోమాలు శివకేశవ కళ్యాణాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సంతోష్ కుమార్ మాట్లాడుతూ 108 జంటలతో 51 రోజుల పాటు కార్యక్రమం పూర్తి అయ్యేలా ప్రణాళిక తో ముందుకు సాగుతున్ధమన్నారు. ప్రతీ రోజు రెండు జంటలు పాల్గొనే అవకాశం ఉందని అన్నారు. పూజ అనంతరం పూజలో పాల్గొన్న జంటలకు ఓడిబియ్యం పోసి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9441796902, 8464896902 నెంబర్ లలో సంప్రదించాలని సూచించారు.



## నూతన సర్పంచులకు శుభాకాంక్షలు

కొమురవెల్లి, మన చౌరస్తా : కొమురవెల్లి మండలంలోని తమ తమ గ్రామ ప్రజల ఆశీర్వాదంతో బాధ్యతలు స్వీకరించిన మండల సర్పంచ్ లు, వార్డ్ మెంబర్లకి అభినందనలు తెలిపి, వారు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రజల సేవే లక్ష్యంగా రాబోయే రోజుల్లో గ్రామల సమగ్ర అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. గ్రామ స్వరాజ్యాన్ని మరింత బలోపేతం చేస్తూ, అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామాల అభివృద్ధిలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాలని అన్నారు.




# ఘనంగా మ్యాథమెటిక్స్ డే

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా ముల్కనూర్ మోడల్ స్కూల్‌లో మ్యాథమెటిక్స్ డేను ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణిత శాస్త్రానికి సంబంధించిన వివిధ రకాల ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించి తమ ప్రతిభను చాటారు. గణిత సూత్రాలు, నమూనాలు, ప్రయోగాత్మక ప్రదర్శనల ద్వారా క్లిష్టమైన గణితాన్ని సులభంగా అర్థమయ్యే విధంగా వివరించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ ప్రదర్శనలు విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని, ఆలోచనా శక్తిని మరింత పెంచాయి. రామానుజుని స్మరిస్తూ జాతీయ స్థాయిలో మ్యాథమెటిక్స్ డే ఈ కార్యక్రమంలో ఎంఈఓ సునీత రాణి మాట్లాడుతూ, భారతీయ మహా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం డిసెంబర్ 22న జాతీయ స్థాయిలో నేషనల్ మ్యాథమెటిక్స్ డేను జరుపుకుంటారని తెలిపారు. గణితం విద్యార్థుల్లో విశ్లేషణ సామర్థ్యాన్ని, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాన్ని పెంపొందిస్తుందని పేర్కొంటూ, భవిష్యత్తులో శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎదగడానికి గణితం పునాదిగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎండి రెహమాన్, ఉపాధ్యాయులు ఆచరిత, డా.రవీందర్ రెడ్డి, వెంకట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న దేవాలయంలో బహిరంగ వేలం

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానంలో అన్నదానం సత్రం ఎదురుగా ఉన్న పార్కింగ్ కాంప్లెక్స్ నందు ఖాళీగా ఉన్న షాప్ నంబర్ 3, 4 ,6 ,7 ,8 ,9 లకు తేదీ 30/ 12/ 2025 రోజున సీల్డ్ కం బహిరంగ వేలం నిర్వహించనున్నట్టు ఈవో ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు షెడ్యూల్ కొరకు రూపాయలు రూ.2 వేలు బుకింగ్ కార్యాలయం నందు చెల్లించి తేదీ 23/ 12/ 25 నుండి 28 /12/ 2025 వరకు దరఖాస్తులు సమర్పించగలరని ఆలయ ఈవో పేర్కొన్నారు.

# ప్రమాణస్వీకారం చేసిన నాగపూరి సర్పంచ్




**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మండలములో నాగపూరి గ్రామ సర్పంచ్ గా బిఆర్ఎస్ బలపరిచిన బండమీది సంతోషి కర్ణాకర్ వరుసగా రెండో సారి స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేసారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రెండవసారి నాకు అవకాశం కల్పించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదములు తెల్పుతూ గ్రామ సమస్యలను పరిష్కరించడానికి గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లోగ్రామ కార్యదర్శి ఏలూరు రాజు, చేర్యాల మాజీ ఎంపీపీ ఉ ల్లంపల్లి కరుణాకర్, టిఆర్ఎస్ నాయకులు బండ మీది కరుణాకర్, ఉప సర్పంచ్ సందీప్,వార్డ్ సభ్యులు, టిఆర్ఎస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# నూతన సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం

**బచ్చనపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచ్‌లు సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్‌ల వివరాలు ఇలా ఉన్నాయి. అలింపూర్ గ్రామానికి పాకాల నాగలక్ష్మి, బచ్చన్నపేట గ్రామానికి అల్వాల నర్సింగరావు, బసిరెడ్డిపల్లికి నల్ల మల్లయ్య, బోనకొల్లూరుకు చిక్కుడు కల్పన, కృష్ణ, బండనాగారానికి ఇజ్జగిరి రాములు, చిన్నరామచర్లకు మహమ్మద్ అజాం, దబ్బగుంటపల్లికి కొంతం చంద్రకళ స్వామి, ఇటుకాలపల్లికి జెర్రిపోతుల రాజు, గోపాల్ నగర్‌కు పెరబోయిన కళ్యాణి పర్శరాములు, గంగాపూర్‌కు జిల్లెల్ల భాస్కర్ రెడ్డి, కొడవటూర్‌కు నీల కవిత మురళి, కేశిరెడ్డిపల్లికి ఆరె రవికుమార్, కట్కూరుకు బాల్ల రవీంద్రనాథ్,



కొన్నే గ్రామానికి కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్, లక్ష్మాపూర్‌కు నూకల కల్పన, రాజిరెడ్డి, లింగంపల్లికి మద్దికుంట రాధాకృష్ణారెడ్డి, మనసన్‌పల్లికి గీస సందీప్, నాగిరెడ్డి పల్లికి బంగారు రవి, నక్కవానిగూడెంకు పోతుల వెంకటేష్, నారాయణపురానికి పరిదే స్వప్న శ్రీనివాస్, పోచ్చన్నపేటకు ఏండి ఫెరోజ్, డమటి కేశ్వపూర్‌కు ఎర్రల విజయ, సోములు, రామచంద్రాపురానికి బొందుగుల నవీన్ కుమార్, సాల్వాపూర్‌కు శ్రీధర్ గౌడ్, తమ్మడపల్లికి బేజాడి సిద్దులు, వి.ఎస్.ఆర్ నగర్‌కు గొడుగు రేణుక, కమలాకర్ సర్పంచ్‌లుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజల మౌలిక అవసరాలు, త్రాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రజల సహకారంతో గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని వారు హామీ ఇచ్చారు. ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.








రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు

# ధూల్మిట్ట జెడ్పీ విద్యార్థులు

**ధూల్మిట్ట, మన చౌరాస్తా :** సిద్దిపేట జిల్లా లో ఇటీవల నిర్వహించిన సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్ కం సెలెక్షన్‌లో జడ్పీహెచ్ఎస్ ధూల్మిట్ట పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో బాలుర జట్టు ప్రథమ స్థానాన్ని, బాలికల జట్టు ద్వితీయ స్థానాన్ని సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఈ విజయంతో ఈ నెల 24 నుంచి 29 వరకు మెదక్ జిల్లా మనోహరాబాద్‌లో నిర్వహించనున్న 10వ తెలంగాణ రాష్ట్ర అంతర్ జిల్లా సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు బాలుర విభాగంలో వశీకర్, శ్రీరామ్ సాత్విక్, రిత్విక్, కార్తీక్, సాత్విక్, రాహుల్, సంజయ్ . బాలికల విభాగంలో రాధిక, శృతి, సంజన, ప్రణతి, హర్షిణి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను, వారికి శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయులు వెగ్గళం సతీష్ కుమార్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.




# నా గౌరవ వేతనం గ్రామాభివృద్ధికే..

**– భీమదేవరపల్లి సర్పంచ్ మాచర్ల కుమార్ స్వామి**

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** గ్రామాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతానని స్పష్టం చేస్తూ, సర్పంచ్‌గా తనకు వచ్చే గౌరవ వేతనాన్ని పూర్తిగా గ్రామపంచాయతీ అభివృద్ధికి కేటాయిస్తానని భీమదేవరపల్లి గ్రామ నూతన సర్పంచ్ మాచర్ల కుమార్ స్వామి ప్రకటించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం ఘనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమార్ స్వామి మాట్లాడుతూ, ప్రజలు తనపై ఉంచిన నమ్మకమే తనకు శక్తి అని పేర్కొన్నారు. గ్రామం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి పనులను సమీక్షించి, మిగిలిన లోటుపాట్లను గుర్తించి రాబోయే ఐదేళ్లలో భీమదేవరపల్లిని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపే విధంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని క్రమంగా అమలు చేస్తామని, ముఖ్యంగా తాగునీరు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. గ్రామంలోని ప్రతి వర్గానికి సమాన న్యాయం జరిగేలా పాలన సాగిస్తామని, అభివృద్ధిలో రాజకీయాలకు తావులేదని పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొంటూ, గ్రామ ప్రగతికి ప్రతి ఒక్కరూ తన వంతు బాధ్యతగా సహకరించాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. పాలకవర్గం, అధికారుల సమన్వయంతో పారదర్శక పాలన అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఐలయ్య, నూతన వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రాజు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో మూడవ బహుమతి

**నడికుడ, మన చౌరాస్తా :** జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన-2025లో ఎండిపోయిన పత్తికాయల పొడితో తయారు చేసిన బయోడిగ్రేడబుల్ కుండీ (Biodegradable Pot) ప్రత్యేక ఆకర్షణగా నిలిచి మూడవ బహుమతిని సాధించింది. ఈ వినూత్న ప్రదర్శనను యుపిఎస్ ముస్త్యాలపల్లి పాఠశాల విద్యార్థి బి. ఈశ్వర్ రూపొందించగా, గైడ్ టీచర్ కందుకూరి శ్రీనివాస్ సమర్థవంతమైన మార్గనిర్దేశనం చేశారు. నర్సరీలలో మొక్కలను పెంచడానికి విస్తృతంగా వినియోగిస్తున్న ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయంగా ఈ బయోడిగ్రేడబుల్ కుండీ రూపొందించబడింది. సాధారణంగా ప్లాస్టిక్ నేలలో కరుగడానికి వందల సంవత్సరాలు పడుతుండటంతో పాటు, నేలలో నీటి శోషణ సామర్థ్యాన్ని దెబ్బతీసి పర్యావరణానికి తీవ్ర హానిని కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో సహజ పదార్థాలతో తయారైన ఈ కుండీలు పూర్తిగా నేలలో కరిగిపోయి మట్టికి హాని కలిగించవని విద్యార్థి తన ప్రదర్శన ద్వారా వివరించారు. హరిత హారం కార్యక్రమం ద్వారా కోట్ల సంఖ్యలో మొక్కలు




నాటుతున్నప్పటికీ, వాటితో పాటు వినియోగిస్తున్న కోట్లాది ప్లాస్టిక్ కవర్ల వల్ల ఏర్పడుతున్న కాలుష్యంపై తగిన స్థాయిలో ఆలోచన జరగడం లేదని ఈ ప్రాజెక్ట్ స్పష్టం చేసింది. ఈ సమస్యకు పరిష్కారంగా సహజ వ్యర్థ పదార్థమైన ఎండిపోయిన పత్తికాయలను వినియోగించి తయారు చేసిన ఈ బయోడిగ్రేడబుల్ కుండీ పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఎండిపోయిన పత్తికాయల వ్యర్థాలను ఉపయోగించడం ద్వారా Reduce-Reuse-Recycle సూత్రాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్ట్ రూపొందించబడిందని గైడ్ టీచర్ కందుకూరి శ్రీనివాస్ తెలిపారు. భవిష్యత్తులో నర్సరీలు, అటవీ శాఖ, హరిత హారం వంటి కార్యక్రమాల్లో ఈ బయోడిగ్రేడబుల్ కుండీల వినియోగం పెరిగితే ప్లాస్టిక్ కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చన్నారు.






## ప్రజెంటేషన్‌లో ఘనంగా
# గణిత దినోత్సవ వేడుకలు

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మండల కేంద్రంలోని ప్రజెంటేషన్ హై స్కూల్లో ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలను స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ గణితం మన దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని, తర్కశక్తి, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందిస్తుందని, గణితాన్ని భయపడకుండా ఆసక్తితో నేర్చుకుంటే భవిష్యత్తులో గొప్ప విజయాలు సాధించవచ్చు అని అన్నారు, గణిత శాస్త్రానికి శ్రీనివాస రామానుజన్ సేవలు చిరస్మరణీయమని, అతని అడుగుజాడల్లో విద్యార్థులు నడుచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల గణిత నమూనాలు, సూత్రాల ప్రదర్శనలు, క్విజ్ లు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు గణిత శాస్త్ర ప్రాముఖ్యత వివరిస్తూ విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు.



# పెద్దమడూరును ఆదర్శంగా తీర్చిదిద్దాలి

## బీఆర్ఎస్ జిల్లా నేత బబ్బురి శ్రీకాంత్ గౌడ్

**దేవరుప్పుల, మన చౌరాస్తా :** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం పెద్దమడుర్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బబ్బురి శ్రీకాంత్ గౌడ్ కోరారు. పెద్దమడూరు గ్రామపంచాయతీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ హాజరయ్యారు. గ్రామాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.అనంతరం సర్పంచి వార్డు సభ్యులను శాలువతో ఘనంగా సత్కరించారు.

# విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**పాలకుర్తి, మన చౌరాస్తా :** ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో కలిగి ఉండాలని సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పోచారం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో భానోత్ సురేందర్ నాయక్ ఆర్థిక సహకారంతో విద్యార్థులకు టీషర్ట్స్, లయన్స్ క్లబ్ సహకారంతో స్కూల్ బ్యాగులు నోట్ బుక్స్ అందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం విజయ్ కుమార్, ఉప సర్పంచ్ సీతారామ్ నాయక్, బానోత్ వెంకన్న, మద్దెల యకన్న, కరుణాకర్,శంకర్, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**పాలకుర్తి, మన చౌరాస్తా :** నియోజకవర్గంలోని తొర్రూరు, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, పెదవంగర, రాయపర్తి మండలాల్లో నూతన సర్పంచులతో పాటు పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ మహోత్సవంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొన్నారు. సభ్యులను సత్కరించి పాలనలో ప్రత్యేక ముద్ర వేసుకోవాలని ఆమె కోరారు. పాలకుర్తి మండలం తీగారం సర్పంచ్ బేతి కుమారస్వామి, అలాగే నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యుల ప్రమాణస్వీకారానికి ముఖ్య అతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ పార్టీపై, పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులపై ఉంచిన అపార విశ్వాసానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో బాధ్యతలు స్వీకరించిన సర్పంచులు గ్రామాభివృద్ధి, ప్రజాసేవనే పరమావధిగా తీసుకుని పని చేయాలని ఆకాంక్షించారు. సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులందరూ ఐక్యంగా, సమన్వయంతో పనిచేస్తేనే గ్రామం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. గ్రామంలో తాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారం, అంతర్గత సీసీ రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ పటిష్టత, పారిశుద్ధ్యం, వీధి దీపాల ఏర్పాటు, పచ్చదనం పెంపొందించడం వంటి అంశాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అలాగే విద్యా, వైద్య సదుపాయాల మెరుగుదలకు కాంగ్రెస్ ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.



# పాలకుర్తిలో బీఆర్ఎస్ విజయయాత్ర

## పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి, మన మన చౌరాస్తా:** స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ దెబ్బకి పాలకుర్తి లో కాంగ్రెస్ పార్టీ బోర్లా పడిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గుర్తును చూసిన ప్రజలు ఈ కాంగ్రెస్ పార్టీని నామరూపాలు లేకుండా చేయటం ఖాయమన్నారు. పార్టీ బలపరిచి గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులతో ఆయన నియోజకవర్గ కేంద్రంలో సోమవారం విజయోత్సవ ప్రదర్శన నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్.! , అధికార మదంతో అధికారులతో ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఎన్నో ప్రలోభాలకు గురి చేసినా! తట్టుకొని నిలబడి విజయం సాధించిన సర్పంచ్ ల పోరాట పటిమ అద్భుతమని కొనియాడారు.





## ఇక యాప్‌తో
# యూరియా

### రైతులకు అవగాహన కల్పించాలి
### కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ, మన చౌరాస్తా : రైతులకు యూరియా ఎరువుల పంపిణీని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎరువుల బుకింగ్ యాప్‌ను ప్రతి రైతు తప్పనిసరిగా వినియోగించాలని, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయి లో రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. సోమవారం జనగామ పట్టణంలోని గ్రోమోర్ ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి.. యూరియా యాప్ తో ఇప్పటి వరకు జరిగిన అమ్మకాలను సంబంధిత రిజిస్టర్ లో పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతీ డీలర్ యూరియా అమ్మకాల రిజిస్టర్ ని తప్పకుండ నిర్వహించాలని, అందులో ఈసారి కొత్తగా బుకింగ్ ఐడి అని ఒక కాలామ్ ని పెట్టి, దాని ద్వారా జరుగుతున్న అమ్మకాల కు సంబంధించిన పూర్తి వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు.యూరియా ఎరువుల బుకింగ్ విధానం 12 దశలో ఉంటుందని సక్రమంగా నమోదు చేసుకోవాలన్నారు. జిల్లాలోని రైతులందరూ ఈ యాప్‌ను తప్పనిసరిగా వినియోగించాలని, ఎలాంటి సందేహాలున్నా సమీపంలోని వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. వ్యవసాయ శాఖ ఏడీఏ అపర్ణ, టెక్నీకల్ ఏవో శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.


Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**